నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 7 ఫిబ్రవరి 2025 పేజీలు 8
గుంటూరు పల్నాడు

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా నేడు ఆలపాటి నామినేషన్

## భారీగా తరలిరానున్న తెదేపా, జనసేన, బిజెపి కార్యకర్తలు - భారీ ర్యాలీకి ఏర్పాట్లు పూర్తి




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కృష్ణ-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా మాజీ మంత్రి, తెదేపా సీనియర్ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ నేడు నామినేషన్ దాఖలు చేయనున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి కి తన నామినేషన్ పత్రాలను ఆలపాటి అందజేస్తారు. ఈ సందర్భంగా గుంటూరు నగరంలోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ గా వెళ్లి నామినేషన్ దాఖలు చేస్తారు. ఇప్పటికే ఆలపాటి గుంటూరు, పల్నాడు, కృష్ణ, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాల పరిధిలో ఉన్న తెదేపా మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎంపీ లు, తెలుగుదేశం, జనసేన, బిజెపి, నాయకులు నామినేషన్ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా వారికి ప్రత్యేకంగా ఆహ్వానాలు పంపారు. ఇప్పటికే కృష్ణ, గుంటూరు జిల్లాల్లో ఆయా నియోజకవర్గాల్లో ఉన్న ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నాయకులతో పెద్ద ఎత్తున ఆత్మీయ సమావేశాలు నిర్వహించి ఓటు హక్కు ఉన్న పట్టభద్రులకు అవగాహన కల్పించారు. తొలి విడత ప్రచారాన్ని పూర్తిచేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి ముందంజలో ఉన్నారు. నామినేషన్ వేసిన తరువాత మరో విడత కృష్ణ, గుంటూరు జిల్లాలో ఆయన పర్యటించి పట్టభద్రుల ఓట్లను అభ్యర్థించనున్నారు.





## స్వయం ఉపాధితో మహిళల ఆర్థికాభివృద్ధి

**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



మహిళల ఆర్థిక ప్రగతికి చేదోడుగా నిలవడం అభినందనీయమని, స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరులోని అంజుమన్ ఇ ఇస్లామియా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో మహిళలకు 90 రోజులపాటు టైలరింగ్ లో ఉచిత శిక్షణ ఇచ్చారు. శిక్షణ అనంతరం కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లను ఎమ్మెల్యే నసీర్ చేతులమీదుగా మహిళలకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి ద్వారా ఇంటికి ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. ప్రస్తుతం టైలరింగ్ లో నూతన ఒరవడులు వస్తున్నాయని, ఈ రంగానికి మంచి ఆదరణ పెరుగుతోందని చెప్పారు. సెంటర్ లో తీసుకున్న శిక్షణను జీవనోపాధికి ఉపయోగించుకుంటూనే, ఈ రంగంలో మరింత ముందుకు వెళ్లాలని సూచించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మహిళలకు గొప్ప అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. అన్ని రంగాల్లో మహిళా శక్తిని ప్రోత్సహిస్తున్నారని, రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చింది సీఎం చంద్రబాబు నాయుడు అని చెప్పారు. ప్రస్తుతం డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు సొంత కాళ్లపై నిలిచేందుకు విరివిగా రుణాలు మంజూరు చేస్తున్నారని అన్నారు. అంజుమన్ ఇ ఇస్లామియా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో అంజుమన్ ఇ ఇస్లామియా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్వాహకులు, అంజుమన్ కమిటీ సభ్యులు ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## రూ. 20 వేల ఆర్థికసాయం అందజేత



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి -తాడేపల్లి కార్పోరేషన్ పరిధి ఉండవల్లి జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బసిరి సోదరుడు సయ్యద్ అష్రఫ్ గొంతు శస్త్ర చికిత్స నిమిత్తం జనసేన పార్టీనేతలు స్పందించి రూ.20వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. గురువారం మంగళగిరి ఆటోనగర్ లోని ఏపీఎంఎస్ఐడీసీ కార్యాలయంలో ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు గారి చేతుల మీదుగా జనసేన నాయకులు రూ.20వేలను వైద్య చికిత్స నిమిత్తం బసిరి కుటుంబ సభ్యులకు అందజేశారు. జనసేన నాయకులకు బసిరి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ఐటీ విభాగం కో ఆర్డినేటర్ చవ్వాకుల కోటేష్ బాబు, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, ఎంటీఎంసీ అధ్యక్షులు వెంకట మారుతీ రావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, జనసేన నియోజకవర్గ నాయకులు జొన్నా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతిపై లైంగిక దాడి

**కేసు నమో చేసిన పోలీసులు**

**మాచవరం మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మాచవరం గ్రామంలో యువత పై అదే గ్రామానికి చెందిన నల్ల మేకల వెంకటేష్ యువతిపై లైంగిక దాడి చేసిన యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాచవరం గ్రామానికి చెందిన నల్ల మేకల వెంకటేష్ ప్రతిరోజు గొర్రెలను తోలుకుంటూ యువతి ఇంటి వైపుగా వెళుతూ ఉండేవాడు. ఈనెల 5వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు ఆ యువత ఇంట్లో ఉంటే అతను వచ్చి బలవంతంగా యువతిపై లైంగిక దాడి చేశాడు. అది వాళ్ళ అమ్మ చూడగా అతను పారిపోయాడు. యువతీ ఫిర్యాదు మేరకు ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆలపాటికి ఓటు... పట్టభద్రుల భవితకు భద్రత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు-కృష్ణా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యం ఆలపాటి రాజాకే ఇవ్వాలని, ఇది పట్టభద్రుల భవితకు భద్రత కల్పిస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పేర్కొన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహం, ఓటింగ్ సరళిపై చర్చించేందుకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసిర్ ఆధ్వర్యంలో గురువారం ఫాన్సీ కళ్యాణమండపం లో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు నూకసాని బాలాజీ, మాజీ మంత్రి ఆలపాటి రాజా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పట్టభద్రులు వేసే ప్రతి ఓటు మీ భవిష్యత్తుకు గీటురాయిగా మారుతుందని అన్నారు. ఓటు ఒక చైతన్యమని, ఆలపాటి రాజా వంటి నాయకులకు మద్దతు తెలపడం ద్వారా రాష్ట్రాభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. గుంటూరు నగరంలో 30 వేలకుపైగా ఎమ్మెల్సీ ఓటర్లు ఉన్నారని, వీరందరూ పోలింగ్ బూత్ కు వచ్చి ఓటు



వేసేలా చైతన్య పరచాలని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లాలో ఓటర్లంతా ఆలపాటి రాజాను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని, మరోసారి కూటమి ప్రభుత్వ పనితీరుకు ఇది తీర్పుగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎన్నికల పరిశీలకులు నూకసాని బాలాజీ మాట్లాడుతూ గుంటూరు జిల్లా ఓటర్లపై అపార నమ్మకం ఉంది. ఆలపాటి రాజాను భారీ మెజారిటీతో గెలిపించి తీరుతారని పేర్కొన్నారు. మాజీ మంత్రి ఆలపాటి రాజా మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో శాసన

- ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిద్దాం
- శాసనమండలిలో కూటమి హవా చాటుదాం
- గుంటూరు ఓటర్లపై అపార నమ్మకం ఉంది
- ఎమ్మెల్సీ ఎన్నికల విస్తృత సమావేశంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్
- హాజరైన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి

మండలిలో పట్టభద్రుల తరఫున తాను గళం వినిపిస్తానని, ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ %బూా% రామ కృష్ణ, జనసేన గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు , చిట్టాబత్తిని చిట్టిబాబు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ రాజా మాస్టర్ పాకనాటి రామ దేవి, జాగర్లమూడి శ్రీనివాసరావు,డిప్యూటీ మేయర్ సజీలా, కార్పొరేటర్ ఎలావుల అశోక్, ఆనంద్ సాగర్, ఎర్రి ధనలక్ష్మి, కార్పొరేటర్ భారతి, కార్పొరేటర్ మీరావలి, టీడీపీ నేతలు, పట్టభద్రులు పాల్గొన్నారు.

# సచివాలయంలో ధరల పర్యవేక్షణపై మంత్రుల కమిటీ సమావేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల మరియు వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ధరల పర్యవేక్షణ పై మంత్రుల కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా, మార్కెట్ ధరలపై నిత్యం పర్యవేక్షణ, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు, మిల్లెట్ల ప్రోత్సాహంపై కమిటీలో చర్చ జరిగిందిప్రస్తుత మార్కెట్ లో ధరల పరిస్థితిని మంత్రులు, అధికారులు సమీక్షించారుడిసెంబర్ 2024లో ఆంధ్రప్రదేశ్ ద్రవ్యోల్బణం రేటు 4.34% కాగా, జాతీయ సగటు 5.22% కంటే తక్కువగా



ఉంది. 154 మండల కేంద్రాల్లోని సీపీ యాప్ ద్వారా ప్రతీరోజూ ధరల సేకరణ, విశ్లేషణ చేస్తున్నట్టు చెప్పారుఅదేవిధంగా 151 రైతు బజార్ ధరలను విశ్లేషించడం జరుగుతుంది ఆంధ్రప్రదేశ్‌లో 69 నిత్యవసర సరుకులు ధరలను పర్యవేక్షిస్తారు, వీటిలో ధాన్యాలు, కూరగాయలు, వంటనూనెలు, మసాలాలు ఉన్నాయి. గత ఏడాదితో పోల్చితే కందిపప్పు (13%), గ్రౌండ్‌నట్ ఆయిల్ (4%), మిర్చి (27%) ధరలు తగ్గాయని వెల్లడించారు. ఏపీ మిషన్ మిల్లెట్ వంటి పథకాల ద్వారా జొన్నలు, రాగిలను ప్రోత్సహించేందుకు నిర్ణయించారు మిడ్-డే మీల్స్, సంక్షేమ పథకాలలో మిల్లెట్లు చేర్చడం జరుగుతుందన్నారు. అదే విధంగా మిల్లెట్ వాడకాన్ని ప్రోత్సహిస్తామన్నారు. రైతులకు ధరల సమాచారం ఎప్పటికప్పుడు అందించేందుకు చర్యలు రాష్ట్ర వ్యాప్తంగా ట్రాన్స్పోర్ట్ ఖర్చులు అధికంగా ఉండడంతో కొన్ని ప్రాంతాల్లో ధరలు పెరగడానికి కారణం కావడంతో... ధరల అదుపుకు తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు మంత్రుల కమిటీ ఆదేశించింది.

# 15లోగా డ్రైన్లు, రోడ్ల ఆక్రమణలను తొలగించాలి





**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్**

గుంటూరు నగరంలో ఈ నెల 15లోగా వార్డ్ సచివాలయాల వారీగా డ్రైన్లు, రోడ్ల ఆక్రమణలను పూర్తి స్తాయిలో తొలగించాలని, ఆక్రమణలు పునరావృతం కాకుండా ప్లానింగ్ కార్యదర్శులు, టిపిబిఓలు భాధ్యత తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో 4 ఆర్ఓబిలు నిర్మించడానికి అనుమతులు వచ్చాయని, సదరు ఆర్ఓబిలు నిర్మాణ పనులు ప్రారంభమైతే ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా రోడ్ల, డ్రైన్ల ఆక్రమణలను తప్పనిసరిగా తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆక్రమణలు తొలగించిన ప్రాంతాల్లో తిరిగి ఆక్రమణలు జరిగితే సంబందిత ప్లానింగ్ కార్యదర్శి, టిపిబిఓలదే భాధ్యత అని, ఆక్రమణలు

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

తొలగించినప్పటికీ పదే పదే ఆక్రమణలు చేస్తున్న వారి పై కేసులు నమోదు చేయాలన్నారు. ఏటి అగ్రహారం జీరో లైన్, శారదకాలనీ, తారకరామ నగర్, నెహ్రు నగర్ మెయిన్ రోడ్లకు సంబందించి రోడ్ డవలప్మెంట్ ప్లాన్ (ఆర్డీపి)లను సిద్దం చేయాలన్నారు. సోమవారం నుండి సచివాలయాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, కార్యదర్శుల వద్ద హ్యాండ్ బుక్ లేదా కాని డైరీ తప్పనిసరిగా ఉండాలన్నారు. త్వరలో జియో ట్యాగ్ కి సమంబందించి ప్రత్యేకమైన యాప్ అందుబాటులోకి తీసుకురానున్నామని, సదరు యాప్ లో అప్ లోడ్ చేయడానికి వీలుగా సచివాలయం పరిధిలో ప్రభుత్వ స్థలాలు, పార్కులకు సంబంధించిన సమగ్ర వివరాలు, మ్యాపులను కార్యదర్శులు కల్గి ఉండాలన్నారు. నగరంలో అనధికార హోర్డింగ్ లు మరియు బ్యానర్లు ఇష్టానుసారం ఏర్పాటు చేస్తుంటే దళం సభ్యులు ఏమి చేస్తున్నారని అసహనం వ్యక్తం చేసి, అనుమతులు లేని హోర్డింగ్ లు మరియు బ్యానర్లను వెంటనే తొలగించాలని ఆదేశించారు. హోర్డింగ్ ల ఏర్పాటుకు అనుమతులు తీసుకున్నఏజెన్సీలు, డిమాండ్, హోర్డింగ్ ల వివరాలతో కూడిన నివేదికను అందించాలన్నారు. ఏజెన్సిలు నగర పాలక సంస్థకు చెల్లించాల్సిన డిమాండ్ త్వరితగతిన వసూలు చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. రోజు వారీ పర్యటనలో అనాధరైజ్డ్ మరియు డీవియేషన్ తో పలు నిర్మాణాలు గుర్తిస్తున్నామని, కార్యదర్శులు ప్రతి రోజు ఫీల్డ్ విజిట్ లు నిర్వహించి అనధికార, డీవియేషన్లతో నిర్మాణాల జరగకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన మిస్సింగ్ సిటిజన్ మరియు ఎంఎస్ఎంఈ సర్వేలు వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో సిటి ప్లానర్ రాంబాబు, ఏసిపిలు రెహమాన్, వెంకటేశ్వర రావు, మల్లిఖార్జున రావు, చంద్రశేఖర్, టిపిఎస్ లు, టిపిబిఓలు, సర్వేయర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా చెట్ల దొంగల కథ.. అధికారులే అసలు దొంగలు



▸ చెట్లు నరికిన వారిపై ఫిర్యాదు చేశామంటున్న ఎన్ఎస్పి జేఈఈ
▸ మాయమైన ట్రాక్టర్.. కేసు నమోదులో అనిచ్ఛితి
▸ రాజీకి ప్రయత్నిస్తున్న అధికార పార్టీ నేతలు

**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్యాలయానికి కూత వేటు దూరంలో కాలువ కట్టపై అక్రమంగా చెట్ల నరికివేత పై పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని ఎన్ఎస్ పి అధికారులు తెలిపారు. అయితే ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు పేర్కొంటున్నారు. అసలు ఈ కథలో దొంగలు ఎవరు.. చెట్లను నరికినవా రా.. కేసు నమోదు కాకుండా అధికార పార్టీ నేతలకు వత్తాసు పాడుతున్న ప్రభుత్వ అధికారులా.? అని స్థానికులు విమర్శిస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన ఎస్ కె భాషా అనే వ్యక్తి పై ఎన్ఎస్ పి జేఇ ఇ.. ఫిర్యాదు చేశామని చెప్తుండగా.. పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయడం లేదా.. అంతు పట్టని " రాజకీయంగా " మారింది. కాలువ కట్టపై నుండి ముందుగానే ట్రాక్టర్ ను పంపించి వేశారు.కొన్ని దుంగలను కూడా తీసుకెళ్లినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. వరుసగా ఐదు రోజులు నుండి రాత్రి వేళలో ట్రాక్టరు పై నరసరావుపేట అడితీ కి మొద్దులను తరలిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ వ్యవహారంలో ఎన్ఎస్పి అధికారులకు తెలియకుండా ఏం జరగదని విమర్శలు ఉన్నాయి. ఈ చెట్లను నరికి వేసిన సదరు వ్యక్తులు తరచూ ఇదే పనిగా వ్యవహరిస్తున్నారని కఠిన చర్యలు తీసుకోకపోతే ఇదే పరిస్థితి కొనసాగుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సంక్షేమఫలాలు అమలు జగన్ కే సాధ్యం

## వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రహీమా



**తెనాలి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ సంక్షేమం పథకాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రహీమ పేర్కొన్నారు. జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గంలో తెనాలి నుండి గోల్డ్ రహీమా జిల్లా ఉపాధ్యక్షుడిగా అవకాశం లభించిన సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక గంగానమ్మపేటలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త అన్నా బత్తుని శివకుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రహీమా మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తోనే మైనార్టీ వర్గాలకు మెరుగైన ప్రయోజనాలు చేకూరాయని అన్నారు. నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో చిత్తశుద్ధితో పని చేశారని, నేటి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేక చేతులెత్తేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. తనకు జిల్లా ఉపాధ్యక్షుడిగా అవకాశం లభించడం పట్ల నియోజకవర్గ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. పలువురు స్థానిక నాయకులు మాట్లాడుతూ అందరిని కలుపుకు వెళ్లే మనసున్న,రహీమాకు జిల్లా ఉపాధ్యక్షుడిగా అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, స్థానిక క్రియాశీలక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాంగణ ఎంపికలో ఏఎస్ఎన్ విద్యార్థులు 100 మందికి ఉద్యోగాలు




**తెనాలి, మేజర్ న్యూస్ :** మెరుగైన విద్యా విధానంతో ఉద్యోగ అవకాశాలకు కావలసిన కమ్యూనికేషన్ స్కిల్స్ ను మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులకు శిక్షణ అందించడంతో పాటు ప్రాంగణ ఎంపికలో తమ విద్యార్థులు ప్రతిభ కనబర్చే విధంగా విద్యానందిస్తున్నామని ఏ ఎస్ ఎన్ విద్యాసంస్థల చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. బెంగళూరుకు చెందిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ లాంగ్వేజ్ మేనేజ్మెంట్ సంస్థ, ఏ ఎస్ ఎన్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల ద్వారా కళాశాలలో బీకాం, బీబీఏ, బి ఎస్ సి, చివరి సంవత్సరం చదువుతున్న 100 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుని ఉద్యోగ అవకాశాలు పొందిన నేపథ్యంలో గురువారం కళాశాల ప్రాంగణంలో విజేతలైన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ అన్నా బత్తుని శివకుమార్ ప్రశంసించారు. అనంతరం సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొలసాని రామ్ చంద్ ప్రాంగణ ఎంపికల నిర్వహణ తీరును వివరించారు. ఐఎల్ఎమ్ సంస్థ, పది రాష్ట్రాలకు చెందిన వివిధ విద్యా సంస్థలలో, కమ్యూనికేషన్స్ స్కిల్స్ సేవలు అందిస్తుందని, ఆయా విద్యాసంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. సంస్థ చైర్మన్ శివకుమార్ మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా ఐ ఎల్ ఎం కంపెనీ, ప్రతిసంవత్సరం తమ విద్యా సంస్థలో ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికి 100 మందికి ఉద్యోగ అవకాశాలు లభించడం సంతోషంగా ఉందన్నారు. ఏప్రిల్ రెండవ వారంలో ఎంపికైన వారంతా ఆ సంస్థలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# తెనాలిలో పట్టపగలే చోరీ - బంగారం, నగదు దోపిడీ

**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మారీస్ పేటలో పట్టపగలే ఇంట్లో చోరీ చేసి తొమ్మిది సవర్ల బంగారం, లక్ష రూపాయల నగదు అపహరించిన సంఘటన చోటుచేసుకుంది. స్థానిక మఠం బజార్లో నివాసముంటున్న షేక్ షాహినా బేగం ఇంటిలో గురువారం పట్టపగలే చోరీ జరిగింది. ఈ చోరీలో 9సవర్ల,బంగారం రూ. 1 లక్ష నగదు దొంగలు ఎత్తుకెళ్లారు. వివరాల్లోకి వెళితే షాహినా బేగం తన పక్క పోర్షన్ లో అద్దెకు ఉండే మహిళతో ఉదయం 11 గంటలకు సమయంలో షాపింగ్ కు వెళ్ళింది. తిరిగి రెండు గంటలకు ఇంటికి వచ్చిన క్రమంలో ఇంటి తాళం పగలగొట్టి ఉండడం లోపల బీరువా తెరచి ఉండడం బంగారు నగల బాక్స్, నగదు చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. త్రీ టౌన్ ఎస్ఐ ప్రకాష్ రావు తమ సిబ్బందితో చోరీ జరిగిన ప్రదేశానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితురాలు షేక్ షాహినా బేగం మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా అదే ఇంట్లో అద్దెకు ఉంటున్నట్లు తెలిపారు.


## అమాత్యులారా! ఆరోగ్య సహాయకుల్ని ఆదుకోండి!!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగాల తొలగింపుతో రోడ్డునపడి ఆకలితో అలమటిస్తున్న వందలాది ఆరోగ్యసహాయకుల కుటుంబాలను ఆదుకోండంటూ అమాత్యులైన రాష్ట్ర మంత్రులందరినీ మరోమారు స్వయంగా కలిసి కోరేందుకు రాష్ట్రవ్యాప్త కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్ వెల్లడించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ప్రసాద్ గురువారం పత్రికల వారికి వివరించారు. ఉద్యోగాలు కోల్పోయి మూడో నెల వచ్చినా తమను నేటికీ పునర్నియామకం చేయకపోవడంతో తీవ్ర ఆందోళన, అత్యంత దయనీయ పరిస్థితుల్లో వున్న ఆరోగ్యసహాయకులు తమను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ప్రభుత్వానికి ఇప్పటికే పలుమార్లు కోరడం జరిగిందని, మెరిట్ లో వుండి కూడా తాము ఉద్యోగం కోల్పోవడం తమను తీవ్రంగా కలచివేస్తోందన్నారు. మేం ప్రభుత్వాన్నే నమ్ముకున్నాం.. మెరిట్ లో వున్నా వారికి తప్పకుండా న్యాయం చేస్తామన్నా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల మాట అమలుకోసం వేచి చూస్తున్నామని ప్రసాద్ వివరించారు. తమ సమస్య విషయమై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో సహా ఎన్.డి.ఏ ప్రధాన పక్షం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరిని, జనసేన పార్టీకి సంబందించి ఆ పార్టీ ముఖ్య నేతలను కలిసి చెప్పడం జరిగిందన్నారు. ఆ సందర్భంగా తప్పకుండా తమకు న్యాయం జరిగేలా చేస్తామని ప్రభుత్వ పెద్దలందరి నుంచి భరోసా వచ్చినా నేటికీ అమలు కాక రోజులు, నెలలు గడిచి పోతుండటంతో బతుకు తెరువు కష్టమై గాల్లో దీపాల్లా తమ బ్రతుకులు గాల్లో కలిసిపోయేలా వున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు కోల్పోయిన తీవ్ర వత్తిడితో ఇప్పటికే ఐదుగురు బలైపోయారని, మరింత మంది బలి కాక ముందే తాము నమ్ముకున్న ప్రభుత్వం, అధికారులు త్వరితగతిన నిర్ణయం తీసుకుని ఉద్యోగాలిచ్చి ఆదుకోవాలని, ఇదే విషయమై రాష్ట్ర వ్యాప్తంగా ఆమాత్యులందరినీ మరోమారు కలిసేందుకు సన్నద్ధమవుతున్నామని ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్ వెల్లడించారు.

## ముఖ్యమంత్రిని కలిసిన జానీ బాషా



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాచర్ల పట్టణానికి చెందిన జానీ బాషా సౌదీ అరేబియాలో స్థిరపడి ప్రస్తుతం ఇండియాకి వచ్చిన జాని భాష అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందించాలి




**గుంటూరు, మేజర్ న్యూస్ :** స్థానిక బ్రాడీపేటలోని శ్రీ వెంకటేశ్వర బాలకుటీర్ 60వ వార్షికోత్సవాన్ని విజ్ఞాన మందిర్ లో నిర్వహించారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందించినప్పుడే వారు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని, సమజాభివృద్ధికి తోడ్పడతారని ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రెక్టార్ శ్రీమతి రత్న షీలా మణి గారు పేర్కొన్నారు. విద్యార్థుల అభివృద్ధికి గురువులు, తల్లిదండ్రులు ఇద్దరూ కృషి చేసినప్పుడే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని ఆమె ఆకాంక్షించారు. డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ సీతారామి రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే యువత ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అప్పుడే యాక్సిడెంట్స్ ని నిర్మూలించ గలుగుతామన్నారు. వాహన చోదకులందరూ హెల్మెట్ ధరించాలని, అతి వేగం ప్రమాదమని తెలియ చేశారు. గాడ్జెట్స్ ద్వారా ప్రక్కదారి పడుతున్నారని, విద్యార్థులను వాటికి దూరంగా ఉంచాల్సిన బాధ్యత పెద్దలదే నని పాఠశాల కరెస్పాండెంట్ దుర్గా రఘురాం గారు ఇచ్చిన సందేశం నేటి తరానికి చక్కని మేలు కొలుపు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.



# రోడ్లకు ప్యాచ్ వర్క్‌లు వెంటనే చేపట్టాలి

## - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**
గుంటూరు నగరంలో రోడ్లకు ప్యాచ్ వర్క్ లు ఎప్పటికప్పుడు చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ రాజాగారి తోట, పొన్నూరు రోడ్, బాలాజీ నగర్, కొరెటపాడు, నవభారత్ నగర్, వికాస్ నగర్ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులను, తనిఖీ చేసి తీసుకోవాల్సిన చర్యలపై ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన, అంతర్గత రహదారులకు వార్డ్ సచివాలయాల వారీగా ప్యాచ్ వర్క్ లను ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు చేపట్టాలని ఏఈలను ఆదేశించారు. బాలాజీ నగర్ రాజీవ్ గృహకల్ప ప్రాంతంలోని యానాది కాలనీలో నూతన డ్రైన్ నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలన్నారు. అలాగే డ్రైన్లలో సిల్ట్ ని ఎప్పటికప్పుడు తొలగించాలని, చెత్త తరలింపుకు అవసరమైతే ప్రైవేట్ ట్రాక్టర్లు అద్దెకు తీసుకోవాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. గృహ కల్ప ప్రాంతంలో డ్రైన్ ఆక్రమణలను తక్షణం తొలగించాలని పట్టణ ప్రణాళిక కార్యదర్శులను ఆదేశించారు. కొరెటపాడు, వికాస్ నగర్ ప్రాంతాల్లో స్థానిక అవసరాల మేరకు డ్రైన్ల నిర్మాణంకు అంచనాలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం బస్టాండ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి, క్యాంటీన్ కి వచ్చే ప్రతి ఒక్కరికీ ఆహారం అందించేలా ఎప్పటికప్పుడు డిమాండ్ కి అనుగుణంగా ఇండెంట్ పెంచుకోవాలని సిబ్బందికి సూచించారు. పర్యటనలో డిఈఈ సతీష్ కుమార్, రమేష్ బాబు, ఏసిపి రెహ్మాన్, టిపిఎస్ లు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వరస్వామి ఘాట్‌రోడ్ లోపాలు సరిదిద్ది పూర్తి చేస్తాం : చీఫ్ విప్ జీవీ





**వినుకొండ మేజర్ న్యూస్**
రామలింగేశ్వరస్వామి గుడి పనులు పరిశీలించిన జీవీ, మక్కెన వినుకొండకు తలమానికమైన రామలింగేశ్వరస్వామి ఆలయాభివృద్ధి, ఘాట్‌రోడ్ నిర్మాణాల్లో లోపాలు సరిదిద్ది త్వరలోనే పనులు పూర్తి చేస్తామన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఇప్పటికే ఘాట్‌రోడ్ పనులు పునఃప్రారంభించామని, అయితే మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఇష్టారాజ్యంగా చేసిన లోపభూయిష్టమైన పనుల్ని ముందు సరి చేయాల్సిన అవసరం ఉందన్నారాయన. గురువారం ఘాట్ రోడ్ పనులు స్వయంగా పరిశీలించారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ఘాట్‌రోడ్ వేగంగా పూర్తి చేయాలన్నదే లక్ష్యమన్నారు. నాటి ఎమ్మెల్యే బొల్లా కాంట్రాక్టర్‌ను పనులు ఆపేయమని, ఆయనే ఇంజినీర్, ఎమ్మెల్యే, కాంట్రాక్టర్‌గా దోచుకున్నారని మండిపడ్డారు. రహదారి మొత్తం దెబ్బతిందని, రాళ్లు వచ్చి పడుతున్నాయని, ఇవే జనంపై పడితే ఎంత నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ఖర్చు తగ్గించుకోవడం కోసం స్లోపింగ్ సరిగా పెట్టక పోవడం, తీసిన బండరాళ్లు తరలించకుండా అక్కడే వదిలేయడం సహా ఎన్నో తప్పులు చేశారన్నారు. సైడ్ స్లోప్స్ లేకపోవడం, రక్షణ గోడలు, కాల్వలు నిర్మించనందున వర్షాలకు రహదారి కోతకు గురైందన్నారు. అందుకే రాష్ట్రస్థాయిలో అనుభవజ్ఞులైన ఇంజినీర్లు పిలిపించి జరిగిన నష్టాన్ని ఎలా సరిదిద్దాలి, భవిష్యత్తులో ప్రజలకు నష్టం లేకుండా ఏ విధంగా చేయాలనే సలహాలు తీసుకుంటామన్నారు. ఘాట్‌రోడ్ నిర్మాణానికి చేయాల్సిన పనులు చాలా ఉన్నాయన్న జీవీ బండరాళ్లతో వర్షాకాలం మరింత ముప్పుని చెప్పినా పట్టించుకోక పోవడం దుర్మార్గంగా పేర్కొన్నారు. రాష్ట్రంలోనే సీనియర్ స్థపతిని తీసుకొచ్చి ఇంకా మెరుగ్గా ఎలా చేయవచ్చో కూడా సలహాలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే తీసి కొండ అంచుల్లో ప్రమాదకరంగా ఉన్న బండ రాళ్లు వేరేచోటకు తరలించాలని అధికారులకు సూచించారు. పాత కమిటీలో కొందర్ని తీసుకుని కొత్త కమిటీ ఏర్పాటు చేసి పనులన్నీ త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. రామలింగేశ్వరస్వామి, అమ్మవార్ల విగ్రహాలు ప్రతిష్ఠాపన చేస్తామన్నారు.

అవసరమైన మేరకు కొంత ఎత్తు తగ్గించి... బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు వెళ్లేలా ఇంజినీర్ల సలహాతో లోపాలు సరిదిద్దుతామన్నారు చీఫ్ విప్ జీవీ. గత వైసీపీ ప్రభుత్వంలో వినుకొండ అభివృద్ధికి రూపాయి తీసుకురావడం బొల్లాకి చేతకాలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబును అడిగిన వెంటనే రూ.2 కోట్లు మంజూరు చేశారన్నారు. వినుకొండ రామలింగేశ్వ రస్వామి గుడిని పర్యాటక కేంద్రంగా, పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పరిశ వెంకటేశ్వరరావు

# పుట్టినరోజు వేడుకలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్**
పరిశ వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపు కోవాలని పలువురు బొకేలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో బి. జయభారత రావు, డిప్యూటీ ఈ ఈ. ఏ .సత్యనారాయణ, జేఏఎస్.చెన్నకేశవరావు. ఎన్. నరసింహా రావు, ఎస్. చిరంజీ వాచారి, వీయన్ చారి, డిప్యూటీ ఈ ఈ డి. శ్యామ్ సుధాకర్, రబ్బాని, కన్నా వి.రావు, దేవిశెట్టి సాంబ శివరావు, పి.రమేష్ బాబు, మధుబాబు తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభా కాంక్షలు తెలిపారు.

# ఉద్యాన పంటలకు రాష్ట్రంలో ఇకపై మరింత ప్రోత్సాహం: చీఫ్ విప్ జీవీ





**వినుకొండ మేజర్ న్యూస్**
తిమ్మాయపాలెంలో ఉద్యాన పంటలు పరిశీలించిన జీవీ ఆంజనేయులు రాష్ట్రంలో ఉద్యాన పంటలకు కూటమి ప్రభుత్వం రూపంలో ఇకపై మరింత ప్రోత్సాహం లభించనుందన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. కేంద్ర ప్రభుత్వ పథకాలను కూడా అనుసంధానం చేసి పండ్లతోటల రైతులకు మేలు చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా పేర్కొన్నారు. ఆ దిశగానే పండ్ల తోటల పెంపకానికి ఉద్యానశాఖ ప్రోత్సాహకాలు అందిస్తోందని, సమీకృత ఉద్యాన మిషన్ పథకం ద్వారా వివిధ రకాల తోటలు, కూరగాయలకు రాయితీని అందిస్తూ ఔత్సాహికులను ముందుకు తీసుకెళ్తుందన్నారు. వినుకొండ మండలం తిమ్మాయపాలెంలో గురువారం డ్రాగన్, జామ సాగును చీఫ్ విప్ జీవీ సందర్శించారు. రైతు అడపాల రామకృష్ణ సాగు చేసిన డ్రాగన్ ఫ్రూట్, జామచెట్లు పరిశీలించి వివరాలు తెలుసుకున్నా రు. సంప్రదాయ పంటలు పక్కనపెట్టి... కొందరు రైతులు పండ్ల తోటలతో మంచి లాభాలు పొం దడం చూస్తే సంతోషంగా ఉందన్నారు. మరీ ముఖ్యంగా డ్రాగన్ ఫ్రూట్, తైవాన్ లెమన్, దానిమ్మ, బత్తాయి, మామిడి, జామ, బొప్పాయి వంటి వాటికి ప్రభుత్వం రాయితీ ఇస్తోందని... మార్కెట్లో కూడా వీటికి డిమాండ్ ఎక్కువ ఉందన్నారు. ఈ అనుభవాల నేపథ్యంలో ఉద్యాన పంటలను మరింత ప్రోత్సాహిస్తామన్న చీఫ్‌విప్ జీవీ ఉపాధిహామీ పథకం ద్వారా ఈ రంగంలోని రైతులకు చేయూతనిస్తామన్నారు. తక్కువ నీటి యాజమాన్యంతో ఎర్రనేలల్లో ఈ పంటల సాగు కి బాగా అనువుగా ఉంటుందని తెలిపారు. సీజనల్ పండ్లు పండే విధంగా రైతులు ప్రణాళిక చేసుకుంటే సంప్రదాయ వ్యవసాయం కంటే వీటిపై రైతులకు ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు.

# బొల్లాపల్లి మండలంలో నకిలీ మిరప విత్తనాల కలకలం





**బొల్లాపల్లి మేజర్ న్యూస్**
జిల్లా కలెక్టర్ కు, ఎస్పీ కి ఫిర్యాదు చేసిన రైతులు రైతులకు నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు, నకిలీ ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక వినుకొండ నియో జకవర్గంలోని బొల్లాపల్లి మండలంలో నకిలీ మిర్చి విత్తనాల వల్ల మిర్చి పంట నష్టపోయామని మండలం లోని పలు గ్రామాల రైతులు బుధవారం జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు కు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు కు, నరసరావుపేట డీఎస్పీ నాగేశ్వరరావు కు రైతులు ఫిర్యాదు చేశారు...ఈ సంఘటన పై వ్యవసాయ శాఖ అధికారులకు కూడా తెలియజేశామని రైతులు తెలిపారు. ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి మిర్చి అమ్మకాలు నిర్వహిస్తున్న కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి, వెంటనే వచ్చి పంటను పరిశీలించాలని ఆదేశించారు. ఈ సంఘటన పై పూర్తి వివరాలు సేకరించి, విచారణ చేపట్టాలని బండ్లమొట్టు ఎస్ఐ బాలకృష్ణ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రైతులకు ఏవరైనా నకిలీ విత్తనాలు, పురుగు మందులు, నకిలీ ఎరువులు అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాల వల్ల మిర్చి పంట నష్టపోయామని రైతుల ఫిర్యాదుతో వ్యవసాయ శాఖ ఏడీఏ రవిబాబు, ఏఓ అంకారావు పంటలను, కళ్ళాల్లో ఉన్న మిర్చి పంటను పరిశీలించారు. ఈ సంఘటన పై ఉన్నతాధికారులకు సమాచారం తెలిజేస్తామని తెలిపారు.

# పవన్ కళ్యాణ్ ఆశయసాధనకు పునరంకితమవుదాం : ఆళ్ళ హరి

**గుంటూరు మేజర్ న్యూస్ :**

సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కుల మత బేధాలు లేకుండా అందరూ ఒక్కటిగా ఉంటూ చక్కటి అనందమయ జీవితాన్ని గడపాలన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యురాలిగా ఎన్నికైన జనసేన కార్పొరేటర్ దాసరి లక్ష్మీని గురువారం రెల్లి రాష్ట్ర నేత సోమి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ దాసరి లక్ష్మి వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు సైతం పట్టుబట్టి 16 వ డివిజన్ ను అభివృద్ధి చేసారని కొనియాడారు. స్టాండింగ్ కమిటీ సభ్యురాలిగా నగరాభివృద్ధికి కృషి చేయాలని అయన దాసరి లక్ష్మీని కోరారు. జనసేనాని పవన్ కళ్యాణ్ భావజాలాన్ని ప్రజల్లోకి మరింత



విస్తృతంగా తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఆళ్ళ హరి పార్టీ శ్రేణులను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంఘ నాయకులు సోమి శంకరావు జనసేన నాయకులు మెహబుబ్ బాషా, దాసరి వాసు, చెన్నం శ్రీకాంత్, మాదుగుల నరసింహ, కళ్యాణ్ రెల్లి, రాజు, టీ యన్ టీ యు సి నాయకులు విజయ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏక సభ్య కమిషన్ చైర్మన్‌ని కలిసిన ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్

**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్:**



ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ఎస్సీ వర్గీకరణ పై నియమించిన ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాను కలిసి వర్గీకరణ అంశంపై వినతి పత్రం సమర్పించిన ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తర తరాలుగా ఎస్సీ సామాజికవర్గంలో వర్గికరణ లేక పోవడంవలన మాదిగలు ఆర్దికంగా, సామాజిక రాజకీయంగా వెనుకపడి వున్నారని కమీషన్ చైర్మన్‌కి వెళ్ళడించారు. పేరుకి ఎస్సీ లైన 100 శాతం లో 10 శాతంకే ఎస్సీ మాదిగలు రిజర్వేషన్ ఫలాలు దక్కుతున్నాయని.. భవిష్యత్ లో మాదిగ సామాజిక వర్గానికి న్యాయం చేకూరేలా మీ కమీషన్ ద్వారా ఎస్సీ వర్గీకరణ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞాప్తి చేశారు.

# బొల్లాపల్లిలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ ఆకస్మిక తనిఖీలు

**బొల్లాపల్లి మేజర్ న్యూస్**

బొల్లాపల్లి మండలంలో బుధవారం బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండలంలోని పలు అంగన్వాడీ, కస్తూరి బా గాంధీ పాఠశాల, మోడల్ స్కూల్, ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేసినట్లు తెలిపారు. రికార్డుల ప్రకారం ఆహర పదార్థాలు లేవన్నారు, అదేవిధంగా కస్తూరి భాగాంధీ పాఠశాలలో కాలం చెల్లిన చిక్కీలు 400 ఉన్నాయని, అవి విద్యార్థులు తింటే అనారోగ్యానికి పాలుకారా అని సిబ్బందిని ప్రశ్నించారు... విద్యార్థులను స్టోర్ రూమ్ లో కూర్చుపెడుతున్న



వైనాన్ని గమనించారు. విద్యార్థులకు నీటి సౌకర్యం లేక ఒక్క పూట స్నానాలు చేస్తున్నారని తెలిపారు. మండల కేంద్రం లోని ఒక ప్రైవేటు పాఠశాలలో 300 మంది విద్యార్థులకు రెండే బాత్రూమ్స్ ఉన్నాయన్నారు. పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు లేరని, స్కూల్ బస్సులు ఫిట్ నెస్, గా లేవని, డ్రైవర్స్ కు ఫిట్ నెస్ సర్టిఫికెట్లు లేవని తెలిపారు... ఈ సంఘటనలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి కి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఈపూరు సీడీపీఓ అరుణ, పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్య
అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో
సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది,
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో
"నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని
నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో
ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను.
ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి
ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.
1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం,
5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను,
8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్,
11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి,
13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు
పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జిల్లా ఇన్‌చార్జిలు: జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466
ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు
సంక్రాంతి శుభాకాంక్షలు..
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
"నేటి దినపత్రిక సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియచేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | |
|---|---|
| పి. బాలు (చిన కొండయ్య) బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987 |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466 | జి.హిరన్మాయి(కన్నల్) నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్ |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201 | వై.ఏసుబాబు గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9866246951 | చెవుల రంగారావు మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635 |
| యం.కృష్ణ మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149 | వి.రవికుమార్ తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200 | డి. చైతన్య వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453 | వి.లూథర్ నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078 |
| జి.ఏలియా ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959 | బి.సాంబశివరావు రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676 | రమేష్ దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840 |
| కె.నాగరాజు రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000 | డి.రమేష్ ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్ శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987 | బి.గురవయ్య వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్ వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723 | పి.మణికంఠ మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్ మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441 | రమేష్ క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828 | రాజ్‌కుమార్ పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్ సెల్ : 9160218268 | షేక్ నాగూర్ నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్ వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239 | నాగరాజు మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913 | రమేష్ నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు. |

# ఎమ్మెల్సీగా అలపాటి రాజాను గెలిపించండి

తెనాలి, మేజర్ న్యూస్



పట్టభద్రుల ఎమ్మెల్సీగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్సీ ఎలక్షన్ తెనాలి నియోజక వర్గ ఇంచార్జీ, ఎమ్మెల్సీ బి.టి.నాయుడు పిలుపు ఇచ్చారు. గురువారం ఎమ్మెల్సీ బి.టి.నాయుడు తెనాలి టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, జెఎస్పి అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బలపర్చిన కూటమి అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి రాజా ను తెనాలి నియోజకవర్గ పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆలపాటి గెలుపు ద్వారా పట్టభద్రులైన నిరుద్యోగులు, టీచర్లు, ఉ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తారని అంతటి అపార అనుభవం ఆయనకు ఉందని తెలిపారు. అంతే గాక గత ఎన్నికల్లో ఎంఎల్ఏ సీటును కూటమి కోసం తృణప్రాయంగా త్యాగం చేయడం అభినందనీయమని నిత్యం ప్రజా శ్రేయస్సు కోరే వ్యక్తి రాజాఅని అన్నారు. టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి ఖుద్దూస్ మాట్లాడుతూ శుక్రవారం ఆలపాటి రాజా నామినేషన్ వేస్తున్న సందర్భంగా తెనాలి మార్కెట్ యార్డు దగ్గర నుండి భారీ ర్యాలీతో గుంటూరు వేంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి ఆలపాటి రాజా తో పాటు నామినేషన్ కార్యక్ర మంలో పాల్గొనేందుకు భారీగానే తరలివెళుతున్నట్లు తెలిపారు.

పట్టణ పార్టీ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్ మాట్లాడుతూ తెనాలి నియోజకవర్గం లోని పట్టభద్రులైన నిరుద్యోగులు, టీచర్లు, తదితరులు కూడా నామినేషన్ కార్యక్ర మంలో భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ మంగమూరి హరి బాబు,కనక రాంబాబు, జొన్నాదుల మహేష్, ఈదర వెంకట పూర్ణ చంద్, రావి చిన్ని, కంచర్ల ఏడుకొండలు, అక్కిశెట్టి వేంకటేశ్వర రావు, ముళ్ళపూడి వెంకట్, మల్లవరపు విజయ్, వసంతం అశోక్, భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి తగని పార్టీ వైసిపి

## - మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్



గుంటూరు మేజర్ న్యూస్:

ఎస్సి వర్గీకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ముగింపు పలికడం పట్ల మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం మాణిక్య వర గుంటూరు నగరం అరండల్ పేటలోని అమరావతి బుక్ హౌస్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సహకరించిన పార్టీలన్నింటికీ ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణ విషయంలో మాదిగలు 75 సంవత్సరాలుగా ఎన్నో కష్టాలు అనుభవించారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్గీకరణ కోసం మంద కృష్ణ చేసిన సుదీర్ఘ పోరాట ఫలితాలను మాదిగలు త్వరలోనే అనుభవిస్తారన్నారు. దేశ వ్యాప్తంగా జరిగిన ఎస్సి వర్గీకరణ పోరాటంలో మంద కృష్ణ మాదిగను దళితుల అంబేద్కర్ గా నిలిచిపోతాడని ప్రశంశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వర్గీకరణ విషయంలో మొదటి నుంచి ముందుండి పెద్ద మాదిగగా పూర్తి సహకారాన్ని అందించారని గుర్తు చేశారు. వైసీపీ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ అని అభివర్ణించారు. దళితులను సర్వనాశనం చేసి పథకాలను ఇవ్వకుండా వారి జీవితాలలో ఖాళీ విస్తరి మిగిల్చిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో వైసీపీ ఉండదగిన పార్టీ కాదని తాను అధికారంలో ఉండగా జగన్ ఏ ఒక్కరిని కలవలేదని అధికారం పోగానే ఇప్పుడు తాను అందర్నీ కలుస్తానని, మాట్లాడుతానని దయ్యాలు వేదాలు వల్లించినట్లు మాట్లాడుతున్నారని దుమ్మెత్తి పోశారు. తాను ఇంకా సీఎంగా పదవులు ఉన్నట్లు భ్రమ్మ పడుతున్నారని ఇందుకోసం తక్షణమే జగన్ అత్యవసరంగా ఆసుపత్రిలో చూపించుకోవాలని హితవు పలికారు. వైసీపీ హయాంలో లక్ష కోట్ల మద్యం కుంబకోణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాను పూర్తి స్థాయిలో టీడీపీలోకి రావడానికి ఇంకా సమయం ఉందన్నారు. రాబోయే రోజులలో గుంటూరు టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా పని చేయాలనే కోరిక టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు వద్ద ప్రస్తావించడం జరిగిందని దానికి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ జనసేవా సమితి నాయకులు చావలి బాలస్వామి, అత్తోట జోసఫ్ , జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు

# హైవే ప్రమాదాల నివారణకై చర్యలు

## - సౌత్ డిఎస్పి జి బానోదయ



గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :

నేషనల్ హైవేపై ప్రమాదాలు నివారించడానికి సంబంధించిన శాఖలతో కలిసి సంయుక్తంగా చర్యలు చేపడుతున్నట్లు సౌత్ డిఎస్పి జి భానోదయ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నల్లపాడు సిఐ కే వంశీధర్, ఎస్సై జనార్దన్ , హైవే సేఫ్టీ ఇంజనీర్లు, ట్రాన్స్పోర్ట్ అధికారలతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సౌత్ డిఎస్పి జి భానోదయ మాట్లాడుతూ తరచూ జరిగే ప్రమాదాల వలన ప్రాణాపాయ పరిస్థితులు నెలకొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గుంటూరు సౌత్ జోన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి సంబంధించిన శాఖలకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా నేషనల్ హైవే రోడ్ల సేఫ్టీ ఇంజనీర్లు, ట్రాన్స్పోర్ట్ అధికారులతో కలిసి ఎక్కడెక్కడ స్పీడ్ బ్రేకర్లు అవశ్యకత ఉంది, రోడ్డు మలుపులు వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వేగ నియంత్రణ కై జాగ్రత్తలపై కూలంకు షంగా చర్చించారు. చర్చించిన అంశాలను వెంటనే ఆచరణలో చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తో పాటు నల్లపాడు సిఐ కే వంశీధర్, ఎస్ ఐ జనార్ధన్, నేషనల్ హైవే సేఫ్టీ ఇంజనీర్లు, ట్రాన్స్పోర్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీపై టాస్క్ ఫోర్స్ సమావేశం



మంగళగిరి, మేజర్ న్యూస్:

ఈనెల 10వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్బెండజోల్ టాబ్లెట్ల పంపిణీ పై గురువారంమంగళగిరి నగరపాలక సంస్థ కార్యాలయం లోని సమావేశం మందిరంలో అల్బెండజోల్ టాబ్లెట్ టాస్క్ ఫోర్స్ సమావేశం జరిగింది. సమావేశంలో అల్బెండజోల్ టాబ్లెట్స్ పిల్లలకు ఎలా పంపిణీ చేయాలి, పాఠశాలలకు పిల్లలు గైరాజర్ కాకుండా చర్యలు తీసుకోవడం, టాబ్లెట్లు తీసుకోని పిల్లలకు రెండో విడతలో ట్యాబ్లెట్లు వేసే విధంగా తీసుకునే చర్యలు తదితర విషయా లపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శకుంతల, ఇందిరానగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష, మంగళగిరి, తాడేపల్లి మండల విద్యాశాఖ అధికారులు బాబు, నాగేశ్వరరావు, ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీదేవి, ఎంపీహెచ్ఓ వెంకటేశ్వరరావు, యూపీహెచ్సీ, పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు డా. ప్రమీలా సెల్వరాజ్ జ్ఞాపకార్థ కూడిక



పెదకాకాని, మేజర్ న్యూస్ :-

బైబిలు మిషను స్త్రీల సభల కన్వీనర్, రెండవ శనివారం ఉప వాస ప్రార్ధనల వ్యవస్థాపక నిర్వ హకులు డా. జె. ప్రమీలా సెల్వ రాజ్ జ్ఞాపకార్థ కూడిక శుక్రవారం ఉదయం 10 గంటలకు పెదకాకాని స్వస్థిశాలలో ప్రారంభ మౌతుందని కుమారుడు, బైబిలు మిషను అధ్యక్షులు రెవ. జె. శామ్యేల్ కిరణ్, కుమార్తె శ్రీమతి అనీలా జోషి మరియు బైబిలు మిషను అధికారులు తెలిపారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయినట్లు వారు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ హాజరై దేవుని ఆశీర్వాదాలు పొందాలని బైబిల్ మిషన్ అధికారులు తెలిపారు.

# గోడ పత్రికలు ఆవిష్కరణ





పెదకాకాని, మేజర్ న్యూస్:-

మహాశివరాత్రి పర్వదినాన్ని పుర స్కరించుకొని గోడ పత్రికలను ఆవి ష్కరించినట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ కృష్ణ కాంత్ అధ్యక్షత వహించారు. ఈనెల 23 నుంచి జరిగే ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ముఖ్యంగా పారిశుద్ధ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే ఆలయం వచ్చే భక్తులను ఎలాంటి అసౌకర్యం కలవకుండా ప్రత్యేక క్యూ లైన్ ల ద్వారా దర్శించుకునే విధంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. వచ్చే భక్తులకు మంచినీటి సౌకర్యం, అన్నదాన ఏర్పాటు, చేయాలని, సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మెడికల్, ట్రాఫిక్ లేకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్. శ్రీనివాసరావు, ఈవోపీఆర్డి కె. శ్రీనివాసరావు, ఫైర్, మెడికల్, ఎక్సైజ్ శాఖల అధికారులు, ఆర్ ఐ శశాంక్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి

## సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు

**గుంటూరు మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అయిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి. హెచ్. బాబురావు డిమాండ్ చేశారు. నేడు 2/7 బ్రాడిపేటలోని సిపియం జిల్లా కార్యాలయంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామారావు అధ్యక్షతన జిల్లా విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సి. హెచ్. బాబురావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చి 8 నెలలు పూర్తైయినది. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసే సందర్భంగా మొదటి సంతకం మెగా డి.ఎస్సీ మీద చేశారన్నారు. కాని ఇప్పటి వరకు ఎప్పుడు పరీక్షలు నిర్వహిస్తారో చెప్పడం లేదన్నారు. ఏదోఒక సాకు పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప హామీని నిలబెట్టుకునే ప్రయత్నం చేయడం లేదన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో భాగంగా తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళలకు నెలకు 1500రూపాయలు, రైతులకి ప్రతిఏటా 20,రూపాయలు, నిరుద్యోగభృతి 3000రూపాయలు ఇస్తామన్నారు. వీటిల్లో ఏ ఒక్కటి అమలు జరగడం లేదన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ వీటిని అమలు చేయాలి అంటే ప్రజలపై భారాలు మోపాల్సి వస్తుందని చెప్పడం సరికాదన్నారు. కేంద్రంలో




భాగస్వామ్యంగా ఉన్నప్పటికీ ఇటీవల బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు రాబట్టడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. వెనుకబడిన జిల్లాలకు నిధులు, రాజధాని నిర్మాణానికి రావాల్సిన గ్రాంటులు తీసుకురావడంలో వైఫల్యం చెందారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పి.ఆర్.సి ప్రకటిస్తామని చెప్పి అచరణలో ఇంత వరకు అమలు చేయలేదన్నారు. మా ప్రభుత్వం కరెంట్ ఛార్జీలు పెంచదని చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇళ్ళులేని పేదలకు ఇళ్ళ స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, మంత్రి నారాలోకేష్ మంగళగిరి ప్రాంతంలో ఇళ్ళ పట్టాలు ఇస్తామని శిలాఫలకం కూడా వేశారన్నారు. కాని అధికారంలోకి వచ్చాక పూర్తిగా విస్మరించారన్నారు. జిల్లా వ్యాపితంగా అనేక మంది ప్రభుత్వ భూముల్లో ఇళ్ళు వేసుకుని నివాసముంటున్నారని, వారికి వెంటనే ఇళ్ళ పట్టాలు ఇవ్వాలన్నారు. రాజధానికి భూములిచ్చిన అస్సైన్డ్ రైతులకు కూడా మిగతా రైతులకు ఇచ్చినట్లే నష్టపరిహారం ఇవ్వాలన్నారు. స్కీమ్ వర్కర్స్ ఆందోళనల ఫలితంగా ఇచ్చిన హామీలను ఇంత వరకు అమలు చేయడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.భావన్నారాయణ, ఇ.అప్పారావు, ఎమ్.రవి, కె.నళినీకాంత్, బూరగ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు డి.శ్రీనివాసకుమారి, జవహర్‌లాల్, దుర్గారావు, డి.లక్ష్మీనారాయణ, బి.లక్ష్మణరావు, కె.అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కెఎల్ యును సందర్శించిన అమెరికాకు చెందిన యూనివర్శిటీ బృందం



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

అమెరికాకు చెందిన యూనివర్శిటీ ఆఫ్ మిస్సోరీ-కాన్సాస్ సిటీ, యుఎస్‌ఎ స్కూల్ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ కెవిన్ జెడ్ ట్రూమాన్ మరియు అంతర్జాతీయ సంభందాల డైరెక్టర్ డాక్టర్ మార్క్ డాలీ, యుఎస్‌ఎ లోని సౌత్ ఆసియా ఇంటర్నేషనల్ మేనేజర్ దీపికా ఫుకాన్ వారి బృంద సభ్యులు గురువారం నాడు స్థానిక వడ్డేశ్వరంలోని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీని సందర్శించారు. యూనివర్శిటీ ఆఫ్ మిస్సోరీ-కాన్సాస్ సిటీ, యుఎస్‌ఎ లోని సౌత్ ఆసియా ఇంటర్నేషనల్ మేనేజర్ దీపికా ఫుకాన్‌తో అనుబంధించబడిన స్కూల్ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ కెవిన్ జెడ్ ట్రూమాన్ మరియు అంతర్జాతీయ సంభందాల డైరెక్టర్ డాక్టర్ మార్క్ డాలీ, కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీని సందర్శించిన వారిలో ఉన్నారు. అనంతరం వారు కెఎల్ యూనివర్శిటీతో తమ యూనివర్శిటీకి ఉన్న దశాబ్ద కాలం నాటి ఒప్పందాలను మరో ఐదేళ్లకు పొడిగిస్తూ అవగాహనా ఒప్పందం కుదుర్చుకుని ఒప్పంద పత్రాల పైన ఇరు యూనివర్శిటీల ప్రతినిధులు సంతకాలు చేసి పత్రాలను మార్చుకున్నట్లు కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ అంతర్జాతీయ సంభంధాల డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు యూనివర్శిటీల బృందాలు కలిసి వివిద అంశాలపైన జరుపుతున్న పరిశోధనల సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చలు జరిపినట్లు తెలిపారు. తక్షణమే అమలులోకి వచ్చేలా రెండు యూనివర్శిటీల కార్యక్రమాలను ప్రారంభించడం ద్వారా కెఎల్ వర్శిటీలో 2వ లేదా 3వ సంవత్సరంలో చదువుతున్న విద్యార్థులను అమెరికాలోని యూనివర్శిటీ ఆఫ్ మిస్సోరీ-కాన్సాస్ సిటీ, యుఎస్‌ఎ కు పంపడంతో పాటు అక్కడ చదువుతున్న విద్యార్థులను కెఎల్ యూనివర్శిటీకి పంపడం వంటి విద్యార్థుల మార్పిడి తక్షణమే అమలులోకి వచ్చేలా ఒప్పందం కుదిరిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెఎల్ యు అంతర్జాతీయ సంభందాల డీన్ డాక్టర్ ఎం. కిషోర్ బాబు, డైరెక్టర్ విజయ్ మారుతి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ గోపీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ టీచర్ పాఠశాలకు విరాళం



**పెదకాకాని, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని వెనిగండ్ల శ్రీ వేమన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు సహ ఉపాధ్యాయునిగా పనిచేసి పదవీ విరమణ చేసిన అవుతు ఇంద్రావతి విద్యార్థులు భోజనం చేయుటకు అవసరమైన భోజనశాల నిర్మాణమునకు రూ. ఒక లక్ష విరాళముగా ఇచ్చినారు. ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ ఇంద్రావతికి ధన్యవాదములు తెలియ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నంబూరు తిరుపతిరావు, ఎస్ఎంసి చైర్మన్ చాదరాజుపల్లి వెంకటేశ్వర రావు, ఎస్ ఎం సి కమిటీ సభ్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

**-సీపీఐ నేత కంచర్ల కాశయ్య**

**తాడేపల్లి, మేజర్ న్యూస్:** కొన్ని దశాబ్దాలుగా రైల్వే, ఫారెస్ట్ పిడబ్ల్యుడి, కొండ పోరంబోకు భూముల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని అనేకమంది పేద ప్రజలు ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలు వెనుకబడిన వర్గాల అందరూ జీవిస్తున్నారని



సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య అన్నారు.గురువారం సాయంత్రం తాడేపల్లి రైల్వే స్థలాలలో నివాసముంటున్న పేద ప్రజలనుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాశయ్య మాట్లాడుతూ ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం ఐదు లక్షలు ఇస్తామని చెప్పిందని, అయితే ఆ ఇళ్ళు కట్టుకోవడానికి పట్టా కావాలని, పట్టా లేకుండా ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం డబ్బులు ఇవ్వదని బ్యాంకులు లోన్లు ఇవ్వరని అన్నారు. రైల్వే, ఫారెస్ట్, ఇరిగేషన్, కొండ పోరంబోకు స్థలాల్లో నివసిస్తున్న వారందరికీ గతంలో చంద్రబాబు,లోకేష్ చెప్పినట్లు పట్టణాల్లో రెండు సెంట్లు రూరల్ మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చిశాశ్వతంగా పట్టాలు మంజూరు చేయాలన్నారు.గత 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదలకు ఉన్నచోటనే వారికి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య,సీనియర్ నాయకులు మానికొండ డాంగే,శ్యామ్, మేరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

వడ్డీ వ్యాపారుల ఒత్తిడితో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఉండవల్లి కి చెందిన జనసేన కార్యకర్త యంద్రపల్లి ఆంజనేయులు కుటుంబ సభ్యులను గురువారం జనసేన పార్టీ నాయకులు పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ఐటీ విభాగం కోఆర్డినేటర్ చవ్వాకుల కోటేష్, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, ఉండవల్లి గ్రామ అధ్యక్షుడు సిగిరి శెట్టి రాజా రమేష్, జనసేన నాయకులు జొన్నా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.








# నిరంతర అధ్యయనంతో ఏదైనా సాధించవచ్చు

**చూసేందుకు రెండు కళ్లు చాలనంత... రికార్డులు హోరెత్తంత.. గుండెల్లో స్ఫూర్తి నింపేంత.. మది పులకించేంత.. ఆటల మందారాలను చూసి మురిసిపోయేంత.. తుళ్లింతలు.. కేరింతలతో మూడురోజుల పాటు విద్యార్థుల సందడితో కళకళలాడే జాతీయ స్థాయి విజ్ఞాన్స్ మహోత్సవ్–2కే25 పండుగను చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు...**

**– గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- ఇండియన్ మ్యూజిక్ కంపోజర్ సింగర్ ఎస్.ఎస్.థమన్
- ఏదో ఒక గేమ్ ఆడాలి
- మాజీ ఇండియన్ వాలీబాల్ ప్లేయర్ మన్యం తులసి రెడ్డి
- పట్టుదలతో పనిచేస్తే త్వరగా స్థిరపడుతారు
- విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య
- ఘనంగా ప్రారంభమైన విజ్ఞాన్స్ మహోత్సవ్ 2కే25
- అద్భుత ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులు
- వివిధ రాష్ట్రాల నుంచి 50 వేల మందికి పైగా హాజరైన విద్యార్థులు



విద్యార్థులు నిరంతర అధ్యయనంతో ఏదైనా సాధించవచ్చునని ఇండియన్ మ్యూజిక్ కంపోజర్ అండ్ ప్లేబాక్ సింగర్ ఎస్.ఎస్.థమన్ పేర్కొన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవం గురువారం వైభవంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇండియన్ మ్యూజిక్ కంపోజర్ అండ్ ప్లేబాక్ సింగర్ ఎస్.ఎస్.థమన్ మాట్లాడుతూ జీవితంలో ఏవైనా కొత్తవి నేర్చుకోవడానికి ఆలస్యం చేయరాదని విద్యార్థులకు సూచించారు. జీవితంలో ప్రతి విద్యార్థి కూడా ఏదో ఒకటి సాధించేలా ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. విద్యార్థులు జీవితంలోని ప్రతి దశను, ప్రతి నిమిషాన్ని ఆస్వాదించి విజయతీరాలకు చేరాలన్నారు. విద్యార్థులు చదువుకే పరిమితం అవ్వకుండా యోగ, సంగీతం, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో ముందు వరుసలో ఉండాలన్నారు. ఫిబ్రవరి 15న విజయవాడలో జరగనున్న ఎన్టీఆర్ ట్రస్ట్ చారిటీ షోలో పాల్గొనాలని విద్యార్థులను కోరారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్‌ను నిర్వహించారు.

**ఏదో ఒక గేమ్ ఆడండి : మాజీ ఇండియన్ వాలీబాల్ ప్లేయర్ మన్యం తులసి రెడ్డి**

విద్యార్థులందరూ ప్రతిరోజు ఏదో ఒక గేమ్ ఆడాలని మాజీ ఇండియన్ వాలీబాల్ ప్లేయర్ మన్యం తులసి రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఫిజికల్ ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రోజులో కనీసం ఒక గంటైనా గ్రౌండ్‌లో ఆటలు ఆడాలన్నారు. వాకింగ్, స్విమ్మింగ్, డాన్సింగ్ లేదా జిమ్‌లోనైనా పాల్గొనాలన్నారు. యువతలో అంతర్లీనంగా సృజనాత్మక శక్తులు ఉంటాయని, ఈ సృజనాత్మకతను వెలికి తీయడానికే ఈ మహోత్సవాలన్నారు. చదువు అంటే పుస్తకాలు ఒక్కటే కాదని, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా పాఠ్యాంశాలేనన్నారు. యువత తమ సహజ శక్తులను దేశ ప్రయోజనాలకు ఉపయోగించాలన్నారు.

**వారే త్వరగా స్థిరపడుతారు : విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య**

విజ్ఞాన్స్ యూనివర్సిటీ గడిచిన 18 సంవత్సరాల నుంచి ఎప్పుడూ ఆగకుండా విజ్ఞాన మహోత్సవాన్ని నిర్విరామంగా చేస్తున్నామని తెలియజేసారు. విద్యార్థులు ఫిజికల్‌గా ఫిట్‌గా ఉన్నట్లైతే మెంటల్‌గా స్ట్రాంగ్‌గా ఉంటారని తెలిపారు. మహోత్సవాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఒకరితో మరొకరు ఎలా మెలగాలి? బృంద సమూహంగా ఎలా పనిచేయాలనే విషయాలు తెలుస్తాయన్నారు. ఎవరైతే ఇటువంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారో వారే అందరికంటే ముందుగా జీవితంలో స్థిరపడుతారని పేర్కొన్నారు.

**నేడు సందడి చేయనున్న సినీతారలు**

రెండో రోజు మహోత్సవ్‌లో భాగంగా నేడు జరిగే కార్యక్రమానికి ఇండియన్ యాక్టర్, డైరక్టర్, స్క్రీన్ రైటర్, హీరో విశ్వక్ సేన్, హీరోయిన్ ఆకాంక్ష శర్మ, యాక్టర్ అభిమన్యు సింగ్ విచ్చేయనున్నారు.

**80 ఈవెంట్ల నిర్వహణ**

విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహోత్సవ్‌లో మొత్తం 80 ఈవెంట్లను నిర్వహించారు. తొలుత నిర్వహించిన స్పోర్ట్స్ ఫీట్‌లో వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, చెస్, అథ్లెటిక్స్, త్రోబాల్, ఫుట్‌బాల్, హాకీ, తైక్వాండో, ఖోఖో, ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్స్, యోగాసన వంటి తదితర క్రీడాంశాల్లో జాతీయస్థాయిలో విద్యార్థులకు పోటీలు ప్రారంభించారు. వీటితోపాటు మ్యూజిక్, లిటెరరీ, స్పాట్‌లైట్, డాన్స్, డ్రమాటిక్స్ అండ్ ఫిల్మ్ మేకింగ్, ఫ్యాషన్, ఫైన్ ఆర్ట్స్, కల్చరల్స్, థియేటర్ ఆర్ట్స్ వంటి తదితర రంగాలను కలుపుకుని సాంకేతిక, సాంస్కృతికాంశాల్లో జాతీయ స్థాయిలో పోటీలను ప్రారంభించారు.

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు**

మహోత్సవ్–2కే25 సంబరాల్లో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా అలరించాయి. కళాకారులు పలు నృత్య రూపకాలకు అనుగుణంగా నర్తించి మంత్రముగ్ధుల్ని చేశారు. ముఖ్యంగా జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఓలలాడించాయి. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే ధ్యానం, యోగాతోనే సాధ్యమని చూపించిన నృత్య ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. అనంతరం కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన " క్రాకర్స్ షో" ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి ( ఎమ్మెస్, ఎఫ్.పీ.ఓఎస్), వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.











